# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

బుధవారం | 22 నవంబర్ 2023 | పేజీలు 8


## పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్‌ను పరిష్కరించండి

### - జిల్లా కలెక్టర్



**- కార్వేటినగరం( మేజర్ న్యూస్):**

ఓటర్ల జాబితాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్‌ను త్వరిత గతిన పరిష్కరించమని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ ఓటరు జాబితాలో పెండింగ్ క్లైయిమ్స్‌లకు సంబంధించి క్షేత్రస్థాయిలో నగరి ఆర్డీవో కార్యాలయం నగరి,నింద్ర, ఎస్ఆర్ పురం,వెదురు కుప్పం కార్వేటినగరం, పెనుమూరు తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మిగతా 2 లో

# అడ్డగోలు వసూళ్లు

చిత్తూరు జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు.10వ తరగతి పరీక్షలు దగ్గర పడటంతో ప్రైవేట పాఠశాలలో కనీసం ఫీజు 125 కాగా ప్రైవేట పాఠశాలలో 1000 నుండి 1500 వసూలు చేస్తూ దందాకు పాల్పడుతున్నారు.విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు.నామ మత్రంగా తనిఖీ చేస్తూ వదిలేస్తున్నారు.గుర్తింపు లేని పాఠశాలలపైనా చర్యలు చేపట్టడం లేదు.కొన్ని పాఠశాలలకు నోటీసులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు.





- పదవతరగతి పరీక్షలు దగ్గర పడటంతో ప్రైవేట్ పాఠశాలలో కనీసం ఫీజు 125 కాగా ప్రైవేట్ పాఠశాలలో 1000 నుండి 1500 వసూలు చేస్తూ దందా...
- పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు, ఫీజుల భారంమోయలేక ఉక్కిరి బిక్కిరవుతున్న తల్లిదండ్రులు
- ఎక్కడా అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం
- నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్**

జిల్లా వ్యాప్తంగా 490 ప్రైవేట్ పాఠశాలలు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి 2945 ఉన్నాయి. వీటిలో ప్రైవేట్ పాఠశాలలు 490 ఉన్నాయి.కార్పొరేట్,ఈ ప్రైవేట్ విద్యాసంస్థల్లో లక్షా 25 వేల వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలల్లో కరొనా సమయంలో ఆన్‌లైన్ పేరిట కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహించి భారీగా ఫీజులు వసూలు చేశారు. విద్యార్థులకు నామమాత్రం తరగతులను నిర్వహించి మొత్తం ఫీజును తీసుకున్నారు.కాగా, ప్రస్తుత విద్యాసంత్సరం మొదటి నుంచే భారీగా ఫీజులను పెంచారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఐఐటీ ఇతర ఫౌండేషన్‌ల పేరిట తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పి సంవత్సరానికి రూ.20 వేల నుంచి రూ.60 వేల వరకు సంస్థలను బట్టి ఫీజులను వసూలు చేస్తున్నారు. కొన్నికార్పొరేట్ విద్యాసంస్థలు

మిగతా 2లో

## కార్తీకమాసం సందర్భంగా

# ఆకాశ దీపం



ఆకాశ దీపం కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్

మిగతా 2లో

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా సాయంత్రం ఉంజల సేవ మండపం వద్ద దేవస్థానం ఆకాశ దీపాన్ని శ్రీకాళహస్తీశ్వ రస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వెలిగించారు. ఈ ఉత్సవంలో దేవస్థానం అధికారులు

# లక్షల్లో ఇళ్ళ నిర్మాణాలు

రాష్ట్రంలో లక్షలాది మంది పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో శరవేగంగా అడుగులు వేస్తోంది. దేశచరిత్రలో కనీవినీ ఎరుగని చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో రాష్ట్రంలో ఒకేసారి లక్షల మంది మహిళల పేర్లతో ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి ఇప్పటికే సృష్టించిన ప్రభుత్వం రికార్డు సృష్టించింది.

వివరాలు 2లో



- కొత్తగా గ్రామాలకు గ్రామాలే నిర్మాణం అవుతున్నాయి...
- వేలల్లో ఊళ్లు పుట్టుకొస్తున్నాయి..
- నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు
- హామీతో ప్రపంచ చరిత్రలో అతి తక్కువ సమయంలో భారీ ఎత్తున ఇళ్ళ నిర్మాణాలు

# లక్షల్లో ఇళ్ళ నిర్మాణాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** లక్షల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన వీరందరికీ పక్కా ఇళ్లు నిర్మించేందుకు పూనుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో రూ.28,084 కోట్ల వ్యయంతో వైఎస్సార్ జగనన్న కాలనీల్లో 15,60,227 ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అన్ని వసతులతో ఇళ్లు మాత్రమే కాకుండా తాగునీరు, విద్యుత్, మురుగు నీటి వ్యవస్థ, ఇంటర్నెట్ వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో సర్వ హంగులతో అందమైన 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీలను



నిర్మించనున్నారు. ప్రపంచ చరిత్రలో అతి తక్కువ సమయంలో ఇంత భారీ ఎత్తున కొత్తగా గ్రామాలకు గ్రామాలే నిర్మిస్తున్న దాఖలాలు మరెక్కడా లేవని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు హామీని 2023 జూన్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు రాష్ట్రంలో రెండు దశల్లో పేదల కోసం రూ.50,944 కోట్లతో మొత్తం 28,30,227 పక్కా ఇళ్లను నిర్మించడానికి ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా మొదటి దశలో రూ.28,084 కోట్ల వ్యయంతో 15.80 లక్షల గృహాలు, రెండోదశలో రూ.22,860 కోట్లతో 12.70 లక్షల ఇళ్లను నిర్మించాలని నిర్ణయించింది. మొదటిదశ ఇళ్ల నిర్మాణాన్ని జూన్ 2022 నాటికి, రెండోదశ ఇళ్ల నిర్మాణాన్ని జూన్ 2023 నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. మొదటి దశలో 8,905 లేఅవుట్లలో 11.26 లక్షల ఇళ్లను వైఎస్సార్ జగనన్న కాలనీలుగా నిర్మించారు. 2,92,984 ఇళ్లను సొంత స్థలాలు కలిగిన లబ్దిదారులకు మంజూరు చేశారు.ఇప్పుడు వైఎస్సార్ జగనన్న కాలనీల్లోని ఇళ్లతోపాటూ సొంత స్థలాలు కలిగిన లబ్ధిదారులకు, ఇళ్లను నివేసిత స్థలాలు కలిగిన లబ్ధిదారులకు ఈ గృహ నిర్మాణాలను కూడా ప్రారంబిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా పేదల ఇళ్ల నిర్మాణం కోసం సిద్ధం చేసిన లేఅవుట్లు కొత్తగా 17,005 ఊళ్లను సృష్టిస్తాయన్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మాటలు నిజమవుతున్నాయి. అవి ఇళ్లు కాదు.. ఊళ్లు అనే దృష్టితో అక్కడ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం ఆదేశించడంతో వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణంతో పాటు భారీ ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం తొలిదశలో 8905 వైఎస్సార్ జగనన్న కాలనీలు నిర్మించగా.. రెండో దశలో 8,100 కాలనీలను నిర్మించనున్నారు. ఈ కాలనీల్లో రూ.4,128 కోట్లతో తాగునీరు, రూ.22,587 కోట్లతో సిమెంట్ రోడ్లు, కాలనీ సైజును బట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ,రూ.4,986 కోట్లతో అండర్ గ్రౌండ్ విద్యుత్ సౌకర్యం, రూ.627 కోట్లతో ఇంటర్నెట్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కు రూ.32,909 కోట్లను ప్రభుత్వం వ్యయం చేస్తోంది. వైఎస్సార్ జగనన్న కాలనీలను అన్ని హంగులతో అందంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రతి ఇల్లు అన్ని సదుపాయాలతో ఉండాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా కాలనీలు రూపు దిద్దు కోబోతున్నాయి. ఒకేరకమైన నమూనాలో ప్రతి ఇంటిని 340 చదరపు అడుగులలో ఒక పడక గది, హాలు, వంట గది, స్నానాల గది, వరండాతో నిర్మిస్తున్నారు. ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు, రెండు ట్యూబ్ లైట్లు, నాలుగు బల్బులు, ఒక సింటెక్స్ ట్యాంకును అందించ నున్నారు. కోవిడ్ 19 ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో.. పనులు లేక నిస్తేజంతో ఉన్న వివిధ రంగాల కు చెందిన కార్మికులకు, కూలీలకు గృహ నిర్మాణం ఊతంగా మారింది. మొదటి దశ ఇళ్ల నిర్మాణం ద్వారా ఉపాధి కూలీలకు కోట్ల పని దినాలు లభించాయి. పెద్ద ఎత్తున ప్రారంభమవుతున్న పనులతో తాపీ మేస్త్రీలు, రాడ్ వెండర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, తయారీదారులు, సిమెంట్ విక్రేతలకు ఉపాధి లభించనుంది. ఇళ్ల నిర్మాణానికి వినియోగించే వస్తువుల ధరలు ఆకాశన్నంటు టుండగా పేదల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర ప్రభు త్వం పేదలపై భారం పడకుండా చర్యలు చేపట్టింది. నాణ్యమైన వస్తువులను మార్కెట్ ధరకన్నా తక్కువకే సరఫరా చేసేందుకు రివర్స్ టెండరింగ్ నిర్వహించి లబ్ధిదారుల కోసం సిమెంట్, ఇతర వస్తువులను నిల్వ చేసు కునేందుకు గ్రామ, మండల స్థాయిలో గోదాములను ఏర్పాటు చేసింది. ఇళ్ల నిర్మాణ పనులతో లక్షలాది మంది తాపీ మేస్త్రీలు, రాడ్ వెండర్లు, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, కూలీలకు ప్రత్యక్షంగా చేతినిండా పనిదొరికి, సామగ్రి రవాణా, హెరా టళ్లు, ఇతరత్రా లక్షల మందికి ఉపాధి కలుగుతోంది.

### లబ్ధిదారుడికి మూడు ఆప్షన్లు..

గృహ నిర్మాణంలో లబ్దిదారుడి నిర్ణయానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇళ్లను నిర్దిష్ట నమూనాలో నిర్మించుకునే విష యంలో లబ్ధిదారుడు సొంతగా నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు మూడు ఆప్షన్లను ముందుఉంచింది.

**1వ ఆప్షన్:** ప్రభుత్వం ఇచ్చిన నమూన ప్రకారం ఇళ్లు నిర్మించుకో వటానికి అవసరమైన నాణ్యమైన నిర్మాణ సామగ్రిని ప్రభుత్వమే సరఫరా చేసి, లేబర్ చార్జీలకు డబ్బు ఇస్తుంది. లబ్దిదారులే ఇల్లు నిర్మించు కోవచ్చు.

**2వ ఆప్షన్:** ఇంటి నిర్మాణానికి అవసరమైన నిర్మాణ సామగ్రిని లబ్ధిదారులు తామే తెచ్చుకోవచ్చు. తమకు నచ్చిన చోట కొనుక్కొని ఇల్లు నిర్మించుకోవచ్చు. దశల వారీగా పని పురోగతిని బట్టి ప్రభుత్వం అక్కా చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలో బిల్లు చెల్లింపులను జమచేస్తుంది.

**3వ ఆప్షన్ :** తాము కట్టుకోలేమని చెప్పిన వారికి, ఆబాధ్యత అంతా ప్రభుత్వమే తీసుకుని నిర్దేశించిన నమూన ప్రకారం ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామగ్రిని సరఫరా చేయడంతోపాటు పూర్తి సహయ సహకారాలు అందించి ప్రభుత్వమే కట్టిస్తుంది.

# అడ్డగోలు వసూళ్లు

మొదటి పేజీ తరువాయి...

నెలవారీగా రూ.1500 నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఫీజులు ఒకేసారి 20 నుంచి 40 శాతం వరకు పెరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అలాగే పుస్తకాలు,నోట్‌బుక్‌లు, బ్యాగులు, స్కూల్ డ్రెస్ ల పేరుమీద భారీగా వసులు చేస్తున్నారు.

### అనుమతులు ఒకలా నిర్వహణ మరోలా

జిల్లాలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు కొన్ని తరగతులకే అనుమతులు తీసుకుని అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ అనుమతులు లేకుండా తరగతులను కొనసాగిస్తున్నారు. 10వ తరగతిలో వేరే పాఠశాలల పేరు మీద అనుమతులు తీసుకోవడం గాని ప్రైవేట్ క్యాండెట్‌గా పరీక్షలు రాయించడం లాంటివి చేస్తున్నారు. ఇదంతా విద్యాశాఖధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఈ వ్యవహారంలో ప్రతి సంవత్సరం భారీగానే చేతులు మారుతున్నాయి. నగరంలో పలు చోట్ల ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వాహకులు గుర్తింపు లేకుండానే పాఠశాలల నిర్వహణ చేస్తున్నారు.

### కనీస సౌకర్యాలు కరువు

తరగతి గదుల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. వెలుతురు,గాలితో పాటు శుభ్రత ఉండాలి.చాలా పాఠశాలల్లో రేకుల భవనాలే తరగతి గదులుగా కొనసాగుతున్నాయి.ఎలాంటి వెలుతురు ఉండడంలేదు.పిల్లలకు ఆడుకోవడానికి కూడా గ్రౌండ్ లేదు.అనుమతుల సమయంలో విద్యాశాఖ చేతివాటం వల్ల విద్యార్థులకు క్రీడాసౌకర్యాలు ఎండమావిగా మారుతున్నాయి.అలాగే పాఠశాల యాజమాన్యాలు వారికి అనుకూలమైన వారిని పెట్టుకుని పేరెంట్స్ కమిటీల సమావేశాలను కాగితాలకే పరిమితం చేస్తున్నాయి.

### ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు భారీగా పెంచారు
### యన్. శ్రీనివాసులు
### బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు బాగా పెంచారు. కరొనా తర్వాత ఖర్చులు పెరిగాయని 30 శాతం వరకు అధికంగా వసూలు చేస్తున్నారు.వీటితోపాటు బుక్స్, డ్రెస్‌లకు అధి కంగా తీసుకుంటున్నారు. తమ ఇద్దరు పిల్లలకు గత సంవత్సరం కంటే 30 శాతం అధి కంగా ఖర్చుపెట్టాల్సి వస్తోంది. ప్రైవేట్‌లో ఫీజులు ఇలా పెంచితే చదివించే పరిస్థితి లేదు.వి.కోట విద్యాశాఖ అధికారికి పలుమార్లు విజిలెన్స్ మోనిటరింగ్ మీటింగ్ నందు ప్రవేట్ పాఠశాలలో దోపిడి పై ఫిర్యాదు చేసినా కూడా చూసి చూడనట్టు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రవేట్ పాఠశాలల జరుగుతున్న దందా అని అరికట్టలేకపోతున్నారు.



### అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం
### సి.విజయేంద్ర రావు డీఈవో

జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు చేపడుతున్నాం.తమకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తూ చర్యలు తీసుకుంటున్నాం.ఇప్పటికే పలు సంస్థలకు నోటీసులు ఇచ్చాం.కొన్ని సంస్థలపై చర్యలు చేపట్టాం, పుస్తకాలు, నోట్‌బుక్స్ విద్యాసంస్థల పరిధిలో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం.

### ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

వి.కోట మండలంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని యన్. శ్రీనివాసులు బహుజన సేన నాయకులు మంగళవారం డీఈవో సి. విజయేంద్ర రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి యన్. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యాసంవత్సరం ప్రారంభం అయినప్పటి నుంచి ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు తుంగలో తొక్కుతూ ఫీజులు యథేచ్ఛగా పెంచుతున్నారని జీవో ఎంఎస్ 1 ప్రకారం ఎటువంటి పుస్తకాలు,యూనిఫాంలు అమ్మవద్దనే నిబంధన ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ పాఠశాల ఆవరణలోనే విక్రయాలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం

మొదటి పేజీ తరువాయి...

అసిస్టెంట్‌కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ అధికారులు టెంపుల్ హరి యాదవ్ వేద పండితులు అర్ధగిరి శర్మ, అర్చకులు చందు స్వామి, బోర్డు సభ్యులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు దేవస్థానం సిబ్బంది దాము, భక్తులు పాల్గొన్నారు.

### ఆఫ్‌లైన్‌లో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం టికెట్లు

**తిరుమల, మేజర్‌న్యూస్:** హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరంలో ఈనెల 23న శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ప్రారంభించాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం టికెట్ ధర రూ.1000/-గా నిర్ణయించారు. ఒక టికెట్‌పై ఇద్దరిని అనుమతిస్తారు. రోజుకు ఆన్‌లైన్‌లో 50 టికెట్లు, ఆఫ్‌లైన్‌లో 50 టికెట్లు కేటాయిస్తారు. ఆన్‌లైన్ టికెట్లను ఈ నెల 16న టీటీడీ విడుదల చేసింది. మొదటిరోజైన ఈ నెల 23వ తేదీ హోమం ఆఫ్‌లైన్ టికెట్లను సోమవారం నుంచి బుధవారం వరకు మధ్యాహ్నం వరకు సప్తగోప్రదక్షిణ మందిరం ప్రాంగణంలో జారీ చేస్తున్నారు. భక్తులు నేరుగా వచ్చి ఆఫ్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఈనెల 24వ తేదీ నుండి ఏరోజుకారోజు టికెట్లు మంజూరు చేస్తారు.

## కార్తీకమాస విష్ణుపూజలు...

**తిరుమల, మేజర్‌న్యూస్:** లోకక్షేమాన్ని కాంక్షిస్తూ పవిత్రమైన కార్తీక మాసంలో తిరుమల వసంత మండపంలో శ్రీమహా విష్ణువుకు సంబంధించిన పూజలు వైఖానసాగమబద్ధంగా నిర్వహించాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌లో ఈ పూజా కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ఈ కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు విష్ణుసాలగ్రామ పూజ. శుక్రవారం మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు కైశికద్వాదశి – శ్రీ తులసీ దామోదర పూజ.ఈ నెల 29న బుధవారం ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు గోపూజ. డిసెంబరు 10న ఆదివారం మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు ధన్వంతరి జయంతి నిర్వహించనున్నట్టు టిటిడి ప్రకటనలో పేర్కొంది.

## పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్‌ను పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి...

చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ ఓటరు జాబితాకి సంబంధించి అందిన ఫారం -6,7,8 క్లైయిమ్స్ లను నిర్ణీత గడువు లోపల నియమ నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. ఈనెల 23వ తేదీ లోపు పెండెన్సీని పూర్తిస్థాయి లో తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఫారం-6,7,8 క్లైయిమ్స్ లను పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయి లో పూర్తిగా బి ఎల్ ఓ లు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు..వచ్చిన ఫార్మ్ల ను ఎప్పటికప్పుడు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కి సంబంధించి చెక్ లిస్ట్ జనరేట్ చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీ లో నగిరి ఆర్డీవో సుజన, సంబంధింత మండలాల తహసీల్దార్ లు,సిబ్బంది.

## ఎలుకల మందు తాగి అంగన్వాడి టీచర్ మృతి

**బంగారు పాల్యం, మేజర్‌న్యూస్:** బంగారు పాల్యం మండల కేంద్రంలోని రాగి



మాను పెంట గ్రామ పరిధిలో అంగన్వాడీ టీచర్‌గా కొనసాగుతున్న పి.సుకన్య, లోకనాథం వయసు 38సంవత్సరాలు రాగిమానుపెంట అంగన్వాడి టీచర్ 19వతేది సాయంత్రం సుమారు 7గంటలకు అనారోగ్య కారణంగా ఎలుకల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు రాణిపేట సిఎంసికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ 20వతేది రాత్రి 10.30గం లకు చనిపోవడం జరిగింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు బంగారుపాళ్యం అర్బన్ సిఐ నాగరాజరావు ఆదేశాలతో కేసు నమోదు చేసి బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎ ఎస్ ఐ మల్లప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ద్వారకనాథ్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శ్రీ మెగా మెడి నీడ్స్ షాప్ స్ట్రెచర్ విరాళం



దేవస్థానం చైర్మన్ కు స్ట్రక్చర్ విరాళం ఇస్తున్న మెగా సంస్థ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం వాస్తవ్యులు శ్రీ మెగా మెడి నీడ్స్ షాప్ అధినేతలు కొండూరు నంద,ముని రెడ్డి, కార్తీక్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు భక్తులు అత్యవసర సమయంలో ఉపయోగపడే స్ట్రెచర్ ను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి స్ట్రెచర్ ను అందజేశారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి లక్షలాది మంది భక్తులు స్వామి అమ్మవాళ్ళ దర్శనం కోసం విచ్చేస్తుంటారు. ఆలయంలో భక్తులకు అత్యవసర సమయంలో లోపల నుంచి వెలుపలికి తీసుకువచ్చే వీలుగా స్ట్రెచర్ ను శ్రీ మెగా మెడి నీడ్స్ షాప్ అధినేతలు కొండూరు నంద, ముని రెడ్డి, కార్తీక్ రెడ్డి కలసి దేవస్థానానికి అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. శ్రీ మెగా మెడి నీడ్స్ షాప్ అధినేతలు, కుటుంబ సభ్యులకు తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, పట్టణ ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటి నగరం తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే లో వచ్చే అధ్యయనం త్వరగా పరిష్కరించాలన్నారు. వీరి వెంట రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ఖజానా కార్యాలయం మార్పు



**పలమనేరు, మేజర్ న్యూస్**

సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని పలమనేరు ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా గల ఎస్బిఐ ఎటీయం ప్రక్క రోడ్డు నందు మార్చబడినదని పలమనేరు ఉపఖజానాధికారి మునికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఉన్నతాధికారుల అనుమతి తో ఈ మార్పు చేసినట్లు తెలిపారు. కాగా మార్పు చేసిన కార్యాలయాన్ని చిత్తూరు జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.రామచంద్ర , ఎటీఓ బి. ఎ.హరినాథ్ లు సందర్శించి కార్యాలయ ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. పలమనేరు ట్రెజరీ పరిధిలో అధికారులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రజలు కార్యాలయ మార్పును గమనించాలని పేర్కొన్నారు.

# బీసీలకు సముచిత న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీనే

### తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**

బీసీలకు సముచిత న్యాయం కల్పించింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ తెలిపారు. జగన్ ప్రభుత్వం బీసీలను పచ్చి మోసం చేసిందని, వైసిపి పార్టీ ని బీసీలందరూ ఏకతాటిపై నిలబడి తరిమికొట్టే సమయం ఆసన్నమైందని జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని స్థానిక ఆర్ఆర్ గార్డెన్స్ నందు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కుల సంఘాల అధ్యక్షులు సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీలందరూ నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతానికి సంబంధించి జిల్లా తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో 100 వాహనాలతో భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పాలన రాక్షస పాలన గుర్తు చేస్తుందని అన్నారు. బీసీల ఓట్లతో గెలుపొంది బీసీలకు సముచిత న్యాయం కల్పించకుండా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో బీసీలకు సముచిత న్యాయం కల్పించింది చట్టసభల్లో వారికి సముచిత రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తార ముఖ రామారావు ఆయన అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. నేడు బీసీ లందరూ వేలాది సంఖ్యలో పాల్గొని ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై విరుచుకుపడ్డారన్నారు కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఆకుల సంఘాలకు తీవ్ర అన్యాయం చేసిందని ఈ సందర్భంగా యాదవ సారికి సాధికారత అధ్యక్షులు శ్రీధర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మల్లేపల్లి వరదరాజులు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




బీసీలకు సముచిత న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీనే అని మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారత అధ్యక్షులు శ్రీధర్ యాదవ్

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ముఖ్యమంత్రి కావాలి-గృహ సారధుల కన్వీనర్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్‌లో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినే తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని మండల గృహసారదుల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం కొమరగుంట సచివాలయంలో సర్పంచ్ ద్రాక్షాయని అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కు ఎందుకు జగన్‌నే కావాలంటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వారికి అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, ఈవోపీఆర్డి పురుషోత్తం, వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి, కోమరగుంట ఎంపీటీసీ సభ్యులు ముని చంద్రారెడ్డి, కొమరగుంట, ఇనాం కొత్తూరు సర్పంచులు ద్రాక్షాయిని, మమత, కోమరగుంట సచివాలయం కన్వీనర్ జగదీష్, బ్రాహ్మణపల్లి సచివాలయం కన్వీనర్ వెంకటేష్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నార్ను

## శ్రీవారి సేవాలో మంత్రాలయం మఠాధిపతి

**తిరుమల, మేజర్‌న్యూస్:**

శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మంత్రాలయం మఠాధిపతి శ్రీ శుభుదేంద్ర తీర్థ స్వామీజీ మంగళవారం దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయం వద్ద మంత్రాలయ మఠాధిపతికి టీటీడీ అధికారులు ఇస్తికపాల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను చేశారు. దర్శనానంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు.



## ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీ అభివృద్ధి

**కుప్పం, మేజర్‌న్యూస్:**



ప్రణాళిక బద్ధంగా కుప్పం మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. వార్డు బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో మున్సిపల్ ఉద్యోగులు, కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ వార్డు బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

## గుణాత్మక పరిశోధన, సాంకేతిక రంగాలలో ప్రాథమిక భావాలు అవసరం

### - ఏపీడీఎంఈ డాక్టర్ రఘునందన్




**చంద్రగిరి,**

గుణాత్మక పరిశోధన సాంకేతిక రంగాలలో ప్రాథమిక భావాలు ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్ అన్నారు. చంద్రగిరిలోని భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని ఆరోగ్య పరిశోధన విభాగానికి చెందిన ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధన విభాగం భవనంలో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల, జాతీయ పోషక సంస్థ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కాలిటేటివ్ రీసెర్స్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ గుణాత్మక పరిశోధన యొక్క ప్రాథమిక భావాలు సాంకేతిక పరిచయం చేయడానికి గుణాత్మక డేటాను కఠినమైన నైతిక పద్ధతిలో నిర్వహించాలని తెలిపారు. వీటిని విశ్లేషించి వీళ్ళు కల్పించడానికి ఈ వర్క్ షాప్ నిర్వహించామని ఆయన వెల్లడించారు. ఇక్కడ పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై ప్రత్యేకంగా డేటాను రూపొందించి ప్రజలకు అవసరమయ్యే పద్ధతిలో అందజేయాలని ఆయన కోరారు. నేటి సమాజంలో పోషక విలువలు తగ్గి ఆహారాన్ని తింటున్న ప్రజలకు పోషక విలువలు తెలిపే వాటిని అందించేందుకు సరైన సలహాలు సూచనలు అందజేయాలన్నారు. క్వాలిటేటివ్ పరిశోధన పరిచయం ఆవశ్యకత గుణాత్మక పరిశోధన పద్ధతులు నైతిక పరిశీలన అని అంశాలను గురించి విపులంగా చర్చించారు. ఈ అర్ధనీవుల పాల్గొని వ్యక్తుల నియామకం లోతైన ఇంటర్వ్యూలు చేసే పద్ధతులు ఫోకస్ గ్రూప్ చర్చ మొదలైన వాటి గురించి కులంకసంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఏ చంద్రశేఖరన్, ప్రభుత్వ మెటర్నరీ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ పార్థసారథి, ఎం ఆర్ హెచ్ ఆర్ యు నోడోల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్సతేంద్రనాథ్, ఐసీఎంఆర్ హెచ్.ఓడి డాక్టర్ సుబ్బారావు, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జర్నలిజం ప్రొఫెసర్ డాక్టర్ త్రిపుర సుందరి, ఎంఅర్హెచ్ఆర్యూ చంద్రగిరి శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ వెనీలా సాహితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్ కేంద్ర కమిటీలు ఏర్పాటులో శ్రీకాళహస్తి అసెంబ్లీ టాప్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వివిధ కమిటీలు నిఘంటువును పురందేశ్వరికి సమర్పణ, కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర సెక్రెటరీ, అసెంబ్లీ కన్వీనర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి శ్రీకాళహస్తి నియోజకవర్గం యొక్క పోలింగ్ బూత్ కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు చేసిన కాపీ ప్రతుల నిఘంటువుని రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో దగ్గుబాటి పురందేశ్వరికి శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఒంగోలులో పాల్గొన్న అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పార్టీ కమిటీల వివరాలను పూర్తి స్థాయిలో తయారు చేసిన ప్రతులను రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఇచ్చినందుకు కోలా ఆనంద్ కుమార్ ని శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోలా ఆనంద్ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో ముందంజలో ఉంటారని కోలా ఆనంద్ ని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు కమిటీలు, పోలింగ్ బూత్ కమిటీలు, వివిధ మోర్చాల కిసాన్, మహిళా, యువ, ఓబీసీ, దళిత, గిరిజన, మైనార్టీ మోర్చాల కమిటీలు, శక్తీ కేంద్రాల కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలవడానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న వివరాలతో నియోజకవర్గం ప్రజలకు వివరించి, ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలతో మమేకం కావాలని పార్టీ కార్యకర్తలను ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర రెడ్డి, అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు వర ప్రసాద్, బి.డి. బాలాజీ, జిల్లా సెక్రెటరీ మరియు అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పులివర్తి నాని జన్మదినోత్సవ వేడుకలు

### - సాయిబాబాకు పూజలు చేసిన నాని దంపతులు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్ చార్జ్ పులివర్తి నాని జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారి నాని దంపతులు చంద్రగిరిలోని సాయిబాబా ఆలయానికి వచ్చి ప్రత్యేకంగా పూజలు సాయిబాబా ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పులివర్తి నానిని పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నాని జన్మదిన వేడుకలను నిర్వహించారు. చంద్రగిరి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పులివర్తి నాని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. భారీ కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నాని కి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానం చేశారు. భారీగా బాణాసంచాలు పేల్చారు. సంబరాలు నిర్వహించుకున్నారు. నాని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కాబోయే ఎమ్మెల్యే అంటూ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రగిరి మండలంలో టవర్ క్లాక్ వద్ద చంద్రగిరి టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను పులివర్తి నాని కేక్ కట్ చేసి అభిమానులకు, పార్టీ నాయకులకు పంచిపెట్టారు. పలువురు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపారు. ఈకార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, మాజీ జెడ్పిటిసి రమేష్ రెడ్డి, అమ్ములు, పార్టీ సీనియర్ నాయకులు కుమార్ రాజా రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు గౌస్ బాషా, నాయకులు ప్రవీణ్ కుమార్, సునీల్, తులసేశ్వర్ రెడ్డి, రాజులగారి వినోద్, వేణు, అబ్బూరి గిరిష్, పెండ్యాల సాగర్, గంగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మున్సిపాలిటీ వార్డులు అభివృద్ధి గోపాలన్న చేసినదే

### - తెలుగుదేశం పార్టీ మహిళా నేత రిషితా రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 24 వవార్డ్ కొండమిట్ట, చెంచులక్ష్మి కాలనీలో క్లస్టర్ కంటా రమేష్, యూనిట్ వినయ్ కుమార్ ,మాజీ కౌన్సిలర్ భీమల మునికృష్ణ,కోనేటి సిద్దులయ్య, భీమల అయ్యప్ప, నాదముని, చంద్ర, ప్రశాంత్, రాఖీ ఆధ్వర్యంలో ఇంటింటికి మీబొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీ వచ్చే 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించలని తెలిపారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి జరగాలంటే గోపాలన్న పాలన రావాలని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛగా బ్రతకాలంటే తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. త్రాగు నీటి సమస్యలు, రోడ్డు సమస్య రిషితా రెడ్డి దృష్టికి తీసుకు రాగ, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో మొదటగా ఇపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కార్వేటినగరం( మేజర్ న్యూస్) కార్వేటి నగరం తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సగిలి సన్మోహన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే లో వచ్చే అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. వీరివెంట రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవవైవిధ్య పరిరక్షణ మానవాళికి రక్షణ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమలరాజపురం ఉపాధ్యాయులు సుధాకర్ జెవివి జిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యులు డాక్టర్.శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లెలో జీవ వైవిధ్యం – పర్యావరణ పరిరక్షణలి అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు వాటికి సంబంధించిన బ్యానర్లు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ జీవ వైవిధ్యాన్ని పరిరక్షించినపుడు మాత్రమే మానవుడు హాయిగా ఉండగలుగుతాడని, జీవ వైవిధ్య పరిరక్షణే మానవ మనుగడకు ఆధారమని తెలియజేశారు. ప్రకృతి పరిరక్షణ, వాతావరణ కాలుష్యం, కరోనా సమయంలో మానవాళి ఎదుర్కొన్న సమస్యలు, పక్షులు, జలచర జీవుల పరిరక్షణ, మూఢనమ్మకాలు మొదలైన అంశాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు మరియు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సృజనాత్మక సమాధానాలు చెప్పి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేశారు. అనంతరం సుధాకర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులచే ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, మోహన్ మురళి, మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు హేమారెడ్డి మరియు ఉపాధ్యాయులు వాసుదేవరెడ్డి, రవిచంద్రారెడ్డి, విశ్వనాథ నారాయణ, సుదర్శన రాజు, సుజల, సత్యవతి, అక్కారిబాబు, భీమారావు, చలపతి రావు, శ్రీనివాసులు, మధు, తిరుమలేశం, రవి, మోహన్ మురళి, హరి పాల్గొన్నారు.

## బీసీల అణచివేత పై రౌండ్ టేబుల్ సమావేశానికి తరలిన తెలుగు తమ్ముళ్ళు



**కుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా కేంద్రంలో జరుగుతున్న బీసీ ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశానికి మంగళవారం కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు తరలి వెళ్ళారు. కుప్పం నుండి చిత్తూరు బీసీ ఐక్య వేదిక కు వెల్తున్న బీసీ ల కోసం రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,బీసీ నియోజకవర్గ అధ్యక్షులు జె.ఎం. సి.మురళీ లు జెండా ఊపి బస్సులను ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం నమ్మక ద్రోహం చేస్తోందని, బీసీలు అందరూ ఏకం అయ్యి సమస్యలను పరిష్కరించుకోవడానికే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు వైసీపీ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోందని, వైసీపీ నాయకులు అనునిత్యం బీసీలపై దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతుండడమే కాకుండా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ పరిరక్షణ చట్టం తెస్తామని చంద్రబాబు, లోకేశలు ప్రకటించడం విప్లవాత్మక పరిణామమన్నారు. వాటితోపాటు గతంలో బీసీ సామాజికవర్గాల్లోని అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని క్యాబినెట్ హోదా, ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. టీడీపీ అందించిన సంక్షేమ పథకాలను బీసీలకు మరోమారు గుర్తు చేస్తూ ప్రస్తుత వైసీపీ హయాంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ పోరుబాట కార్యక్రమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుప్పం బీసీ నియోజకవర్గ అధ్యక్షులు జె.ఎం.సీ మురళి,కుప్పం మండలం అధ్యక్షులు బి.ఈశ్వర్,మున్సిపాలిటీ అధ్యక్షులు సతీష్ కుమార్,రామకుప్పం అధ్యక్షులు వేలు, శాంతిపురం అధ్యక్షులు చలపతి, గుడిపల్లి అధ్యక్షులు ఉదయ్, నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ వెంకటరమణ,రాష్ట్ర నాయకులు రాజు శాంతారాం పాల్గొన్నారు.

## కేఎం కండిగ సచివాలయంలో జగన్ అన్న ఎందుకు కావాలి

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:**



చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని కేఎం కండిగ గ్రామ సచివాలయంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్ర రెడ్డి శిరీష్ రెడ్డి స్థానిక సర్పంచి ప్రవళిక భూపతి ఆధ్వర్యంలో మంగళవారం మన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కేఎం కండిగ గ్రామ పంచాయతీకి అభివృద్ధి చెందిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో కోట్ల అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ దక్కిందని అన్నారు.ప్రత్యేక నిధులు కింద.7.60.48.394 కోట్ల రూపాయలువచ్చారని అన్నారు. త్వరలో రానున్న2024. వైఎస్ఆర్ ప్రభుత్వం గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ కి కానుక ఇవ్వాలని అన్నారు.మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా ఇప్పటి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కి దక్కిందని అన్నారు.వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి వైయస్సార్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాల సిబ్బంది ఏర్పాటుచేసి ఉద్యోగులు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కిందని అన్నారు.అమ్మఒడి,ఆరోగ్యశ్రీ, రైతు భరోసా,మహిళలకు సున్న వడ్డీ, 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 18వేల రూపాయలు ఇచ్చారని అన్నారు.అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు గుర్తించి జగనన్నకు ఓటేసి గెలిపించాలని జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చెంగల్రాయలు,ఇ ఓ పి ఆర్ డి దుర్గాప్రసాద్,మార్కెట్ కమిటీ సభ్యులు వైయస్సార్ పార్టీ పంచాయతీ కన్వీనర్ అశోక్, వైస్ సర్పంచి కుట్టి రాయల్ పంచాయతీ సచివాలయం కన్వీనర్ ఈశ్వర బాబు,తదితరులు పాల్గొన్నారు.

# కత్తిర పల్లి ఉన్నత పాఠశాలలో కుల గణనపై శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగర మండలం కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో కుల గణనంపై శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో మోహన్ మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం మాట్లాడుతూ జిల్లా కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, చిత్తూరు వారి ఉత్తర్వుల మేరకు కార్వేటిన గరం మండలములోని అన్ని గ్రామ పంచాయితీ ల యందు కుల గణన సర్వే-2023"ను తేది.27-11-2023 నుండి డిశంబరు 10-12-2023 గ్రామ పంచాయితీల యందు నిర్వహించావలసి నదిగా తగు ఆదేశములు వాలంటీర్లకు



మరియు సచివాలయ సిబ్బందికి జారిచేయడమైనది. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కతేరపల్లి నందు యం.యం.విలాసం, అన్నూరు, అలత్తూరు, కొల్లగుంట, గాజంకి, కత్తేరపల్లి, అమ్మపల్లి సచివాలయ సిబ్బందికి అందరు వాలంటీర్లకు మరియు సచివాలయ సిబ్బందికి, ఎనుమరేటర్లు, సూపర్వైజర్లు, శిక్షణ ఇవ్వడమైనది. సర్వే పర్యవేక్షణ నిమిత్తము మండల స్థాయి అధికారులను నియమించి పక్కాగా కుల గణన సర్వే నిర్వహించవలసి నదిగా ఆదేశించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో విస్తరణ అధికారి లక్ష్మీపతి, మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్, ఆర్డబ్ల్యుసిఏ ఈ గిరీష్ ట్రైనర్ శంకర్, లోకేష్ బాబు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఏనాడు కుప్పం గురించి పట్టించుకోలేదు : ఎమ్మెల్సీ భరత్

**కుప్పం,మేజర్ న్యూస్:** 35 సంవత్సరాలుగా కుప్పం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రబాబు నాయుడు ఏనాడు కూడా కుప్పం గురించి పట్టించుకోలేదని.. కరోనా కష్టకాలంలో కుప్పం వైపు కన్నెత్తి కూడా చూడలేదని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ విమర్శించారు. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా కుప్పం మండల పరిధిలోని వెండుగంపల్లిలో ఎమ్మెల్సీ భరత్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నారని..అంతకు ముందు 2014 లో ఆయన ముఖ్యమంత్రి కావాలనుకున్నప్పుడు ప్రతి ఇంటికి ఏటిఎం కార్డులు పంపించారని..గెలవకముందు లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను డబ్బులు వస్తుందని చెప్పి మభ్యపెట్టి గెలిచిన తర్వాత ఒక్క ఏటీఎం కార్డు అయినా పనిచేసిందా అని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఎలక్షన్ దగ్గర్లో ఉంది కాబట్టి నాలుగున్నర సంవత్సరాలలో టిడిపి శ్రేణులు ఎవరు ఎక్కడ వెళ్లారో తెలియదు కానీ.. కరోనా సమయంలో రోడ్లలో తిరగడానికి భయపడ్డారని..! అలాంటి సమయంలో కుప్పం ప్రజలు ఎంతమంది ఇబ్బందుల్లో ఉన్నారు.. ఎన్ని హాస్పిటల్లో ఎంతమంది డాక్టర్ సిబ్బంది ఉన్నారు ఎవరు పనిచేస్తున్నారు? ఎంతమందికి అంబులెన్సులు కావాలి.. ! ఎంతమంది కరోనా పేషెంట్స్ ను హాస్పిటల్ అడ్మిట్ చేయాలి..? ఒక్కటంటే ఒక్కరోజైనా చంద్రబాబు నాయుడు పట్టించుకోన్నారా అని ప్రశ్నించారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు నాయకులు అందుబాటులో ఉండరు... ఓట్లుకు మాత్రమే మనం అవసరమన్నారు. వారి నాన్నగారు చంద్రమౌళి సైతం కరోనా సమయంలోనే ప్రజల కోసం పోరాటం చేసి అనారోగ్యంతో చనిపోయారని అన్నారు.కరోనా సమయంలో కుప్పం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇక్కడే ఉన్నానని... చంద్రబాబు నాయుడు 35 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉంటూ ఒక మీటింగ్ కూడా పెట్టలేదని కరోనా సమయంలో ఎవరు ఎలా ఉన్నారని పట్టించుకోలేదని విమర్శించారు.స్థానిక ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పని చేసి.. ప్రజల కష్టాలు తీర్చి ఓటు అడిగే వాళ్లకి ఓటు వేయాలని.. ఆయన కోరారు.

## ఓటర్ల జాబితాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్‌ను త్వరగా పరిష్కరించండి : జిల్లా కలెక్టర్

ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్: ఓటర్ల జాబితా కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లైయిమ్స్ ను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు మంగళవారం జిల్లా కలెక్టర్ సన్మోహన్ ఎస్ఆర్ పురం మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ..ఓటరు జాబితాలో పెండింగ్ క్లైయిమ్స్ లకు సంబంధించి వాటిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ మాట్లాడుతూ.ఓటరు జాబితా కి సంబంధించిన ఫారం -6,7,8 క్లైయిమ్స్ లను నిర్ణీత గడువు లోపల నియమ నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. ఈనెల 23వ తేదీ లోపు పెండింగ్ లో ఉన్న వాటిని పూర్తిస్థాయి లో తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఫారం-6,7,8 క్లైయిమ్స్ లను పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయి లో పూర్తిగా బి ఎల్ ఓ లు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు..వచ్చిన ఫార్ము ను ఎప్పటికప్పుడు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కి సంబంధించి చెక్ లిస్ట్ జనరేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల తాసిల్దార్ బెన్ని రాజు డిప్యూటీ తాసిల్దార్ లోకనాథ పిళ్లై, ఎంఈఓ అరుణాచలం రెడ్డి,సర్వేర్ మురళి,సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ నరసింహులున్నారు

## క్లైయిమ్స్‌ను క్షేత్ర స్థాయి పరిశీలనతో పరిష్కరించండి - జిల్లా జాయింట్ కలెక్టర్

**గంగవరం మేజర్ న్యూస్:** ఓటర్ల జాబితా కు సంబంధించి అందిన క్లైయిమ్స్ ను క్షేత్ర స్థాయి పరిశీలనతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఓటరు జాబితాలో పెండింగ్ క్లైయిమ్స్ లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పెద్ద పంజాణి,గంగవరం, శాంతిపురం,కుప్పం మండలాల తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులుమాట్లాడుతూ..ఓటరు జాబితా కి సంబంధించి అందిన క్లైయిమ్స్ లను త్వరితగతిననియమ నిబంధనల మేరకుపరిష్కరించాలన్నారు.బి ఎల్ ఓ ల వారీగా అందినక్లైయిమ్స్ లను అందుకుసంబంధించి తీసుకున్న చర్యల పై సమీక్షించారు. ఈ ఆకస్మిక తనిఖీ లో జెసి వెంట పలమనేరు,కుప్పం ఆర్డీఓ లుమనోజ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, సంబంధిత మండలాల తహసీల్దార్ లు, సిబ్బంది కలరు.

## ఆడుదాం ఆంధ్ర ను జయప్రదం చేయండి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ



సచివాలయ సిబ్బంది విజయవంతం చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈనెల 11 నుంచి ఐదు రోజులపాటు మండలంలోని 8 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ ఆటలను నిర్వహిస్తామని చెప్పారు. 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఆటలలో పాల్గొనవచ్చు అన్నారు. ఆటలలో పాల్గొనే వారి పేర్లను వాలంటీర్లు సేకరించాలన్నారు. ఈ ఆటలలో సచివాలయ సిబ్బంది ఎవరు పాల్గొనరాదని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ రెడ్డిశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీడీవో రాజేంద్ర, డీటీ లోకేష్, మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, సర్పంచ్‌లు నాగిరెడ్డి, జీవలత, సుధారాణి, హేమలత, అన్సర్ బాషా, వైఎస్ఆర్సీపీ నాయకులు కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, బాలాజీ, రామనారాయణ రెడ్డి, అమరనాధ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పనపాకంలో చెవిరెడ్డి పెళ్లి కానుక పంపిణీ

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** :చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలోని అమాసవారిపల్లి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారముతో రెండు కుటుంబాలకు పెళ్ళికానుకలను స్థానిక నాయకుల అందజేశారు. నియోజకవర్గంలో పేద,బడుగు, బలహీన వర్గాల కుటుంబాల పెళ్లిళ్లకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు సొంత నిధులతో నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు, బంగారు తాళిబొట్టు,బాచికలు, కాలిమెట్లు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదము,అందజేయటం ఆనవాయితీ. అందులో భాగంగా పనపాకం పంచాయతీలోని అమావాసవారి పల్లికి చెందిన హేమచంద్ర, మునికుమారిల కుమార్తె త్రివేణి, అమాస నాగరాజ,విజయల కమార్తె అపర్ణ ల పెళ్లి సంధర్భంగా గ్రామంలోని రెండు కుటుంబాలకు పెళ్ళికానుకున్న స్థానిక నాయకుల అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుమారు 30 వేల రూపాయలు విలువచేసే నూతన వధూవరులకు పెళ్ళికానుకను అందజేస్తున్నారన్నారు. అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాల్లోనూ,సంక్షేమ కార్యక్రమాల్లోనూ, చంద్రగిరి నియోజకవర్గం ముందుందని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం,పంచాయతీ అధ్యక్షులు పానేటి చెంగల్రాయులు, కసాగోపాల్,అమాస నాగేశ్వరరావు, అమాస భాస్కర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరికి బెదిరింపులను ఖండించిన వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, సత్యవేడునియోజకవర్గం,వరదయ్యపాలెం మండలంకు



చెందిన సీనియర్ రిపోర్టర్ ను ఇద్దరు వ్యక్తులు బెదిరించిన విషయంపై స్థానిక ప్రెస్ క్లబ్ స్పందించింది.మీడియా ప్రతినిధులు సమావేశమై ముక్త ఖంఠంతో బెదిరింపులు చర్యను ఖండించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సామార్ల హరి మాట్లాడుతూ ప్రభుత్వంకు ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే మీడియాను కొన్ని విషయాలపై వార్తలు వ్రాయకూడదని చెప్పడం, సరైన సమాచారం కొఅకు దరఖాస్తులు చేయకూడదని చెప్పడం సరైన పని కాదని తెలిపారు.మంచి-చెడులను తెలపడం మీడియా పని అని,కొన్ని విషయాలపై ప్రజలను, ప్రజా ప్రతినిధులను,అధికారులను అప్రమత్తం కూడా మీడియా చేస్తుందని తెలిపారు.భవిష్యత్‌లో ఇలాంటి చర్యలు జరగకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## 10 వ తరగతి నందు ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి మంచి పేరు తీసుకు రావాలి : ఎంఈఓ




**పాకాల, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పాకాల మండలం విద్యా శాఖాధికారి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఉత్తమఫలితాలు సాధించాలని బాబ్జి అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని ఓబుల శెట్టి వారి పల్లి ఉన్నత పాఠశాల, మద్ది నాయని పల్లి ,కొత్త ఒడ్డిపల్లి, వల్లివేడు మొదలైన ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఆయన 10 విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను బాగా విని పబ్లిక్ పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులు రాసిన నోట్ బుక్స్‌ను చూసి తప్పులను సరిచేయాలని అన్నారు.సకాలంలో సిలబస్ పూర్తి చేసి వాటికి చెందిన నోట్స్ ను పిల్లలకు అందించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఉండే స్మార్ట్ టి.వి.మరియు ఇంటరాక్టీవ్ ప్యానల్ బోర్డ్స్ ఉపయోగించి లెసన్స్ చెప్పాలని అన్నారు.పట్టుదలతో చదివితే మంచి మార్కులను తెచుకోవచ్చు అని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ,సుబ్బా రామయ్య, వనజ కుమారి, ఉపాధ్యాయులు ,సి.ఆర్.పి.లు శ్రీనివాసులు ,శివ కుమారి పాల్గొన్నారు.

## తిరుపతి రుణం తీర్చుకో బాను

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:**

చిత్తూరు నుంచి తిరుపతికి బ్రతుకుతెరువు కోసం వచ్చి ప్రధాని మోడీ తరువాత నేనే అనే స్థాయికి చేరుకుని తిరుపతి అభివృద్ధి కోసం శ్రీవారి ఒక్క శాతం నిధులను అందనివ్వకుండా అడ్డుకోవడం బిజెపి నేత భాను ప్రకాష్ రెడ్డి కి మంచిది కాదని వైసీపీ నాయకులు పసుపులేటి సురేష్, నైనర్ సురేష్ తదితరులు హెచ్చరించారు తిరుపతి ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియా ముందు మీరు మాట్లాడుతూ 99 శాతం ప్రజలు శ్రీవారి ఒక్క శాతం నిధులను తిరుపతి అభివృద్ధికి కేటాయించడాన్ని హర్షిస్తుంటే భాను ప్రకాష్ రెడ్డి ఇలా తిరుపతి నీడలో ఎదిగి అభివృద్ధి కి మోకాలు అడ్డు పెట్టడం సమంజసమా అని ప్రశ్నించారు. భానుప్రకాష్ రెడ్డి తిరుపతి రుణం తీర్చుకోవాలన్నారు.

## త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి చంద్రబాబు

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్ న్యూస్:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా 53 రోజులు పాటు జైల్లో నిర్బంధించగా.. ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు కు సంఘీభావంగా రోడ్ల మీదకు వచ్చి తమ మద్దతు తెలియచేశారు అయితే.. చంద్రబాబుకు కోర్టు రెగ్యులర్ బైలు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కుప్పంలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.చంద్రబాబు పై పెట్టిన కేసులు అన్నీ అక్రమ కేసులని ప్రజలు నమ్ముతున్నారు కాబట్టే .. అన్ని కార్యక్రమాలలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మద్దతు తెలుపుతున్నారన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే వార్డు బాట

**- కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్**



**కుప్పం,మేజర్ న్యూస్:**
కుప్పం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియచేడంతో పాటు ప్రజా సమస్యలనూ తెలుసుకునేందుకే వార్డు బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు.కుప్పం మున్సిపల్ పరిధిలోని 25 సెగ్మెంట్లల్లో వార్డు బాట ద్వారా మున్సిపల్ అధికారాలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించడం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని 22 వార్డులో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అధికారులు, ప్రతినిధులు తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా వార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కాగ ప్రజలు నుండి వస్తున్న చిన్న, చితుక సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాల్టీ పరిధిలో అన్ని వార్డుల్లో పర్యటిస్తానని ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 22 వ వార్డు ఇంచార్జ్ కో ఆప్షన్ సభ్యులు అరుల్, వార్డు కౌన్సిలర్లు మోహన్ రాం, సయ్యద్ అలీ, రాజ్ కుమార్,గణపతి, రంగన్న,జగన్, ఆంజనేయస్వామి గుడి చైర్మన్ కుమరేషన్, మైనారిటీ అధ్యక్షులు సర్దార్ భాషా,వక్ఫ్ బోర్డ్ మెంబర్ అలీవాయ్,స్థానిక వైస్సార్సీపీ లీడర్ బిడా బాబు, కో. కన్వీనర్ జయశంకర్ సచివాల కన్వీనర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబంది, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం నర్సులు, స్థానిక వైఎస్ఆర్సిపి లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి రౌండ్ టేబుల్ సమావేశానికి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:**
చిత్తూరు ఆర్ఆర్ గార్డెన్స్లో మంగళవారం జరుగుతున్న బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి మండలంలోని తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలుగు తమ్ముళ్లు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చందు ఆధ్వర్యంలో ర్యాలీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో కోలా జయచంద్ర, శివరాం యాదవ్, చంద్రబాబు, భాస్కర్ యాదవ్, తిమ్మరాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్సు

# అందుబాటులో ఉంచండి- ఎన్ సీఆర్ సీ సిబ్బంది

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మహాప్రస్థానం కోసం అంబులెన్సు అందుబాటులో ఉంచండని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ఫుడ్ అండ్ సేఫ్టీ హెల్త్ కో-ఆర్డి నేటరు హరీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్ సీఆర్ సీ ప్రతినిధులు మంగళవారం ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, డిప్యూటీ కార్యనిర్వాహణాధికారి వెంకటసుబ్బయ్యను వేర్వేరుగా కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో అంబులెన్సు అందుబాటులో లేకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అనారోగ్యంతో ఎవరైనా తుదిశ్వాస విడిచితే ప్రైవేటు అంబులెన్సులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ప్రైవేటు అంబులెన్సుల వారు



దేవస్థానం చైర్మన్కి వినతిపత్రం ఇస్తున్న ఎన్ఆర్సిసి సిబ్బంది

రూ.వేలకు వేలు వసూలు చేస్తున్నారన్నారు. ఈ భారం పేదలు భరించలేక పోతున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో పురపాలక సంఘం వారు శవాలను తరలించాల్సి వస్తోందన్నారు. ఈ దారుణ పరిస్థితులు జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధుల దృష్టికి రావడంతో ముక్కంటి ఆలయ అధికారులను కలవాల్సి వచ్చిందన్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో రెండు అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని ఇందులో ఒకటి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మహాప్రస్థానం కోసం ఇస్తే పేదల సమస్య తీరుతుందన్నారు. మానవతా దృక్పథంతో ఆలయ అధికారులు ఆలోచించి ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్సు ఇవ్వాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య సానుకూలంగా స్పందించారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను సభ్యులకు చాలా మంచి ఆలోచన వచ్చిందని... ఇందుకు తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి, ఆర్గనైజరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో కార్తీక్ నెల మొదటి మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సకాలంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి చేయండి : స్మార్ట్ సిటీ ఎం.డి.హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
నగరంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను సకాలంలో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను, కాంట్రాక్టర్లు ను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, ఏఈకామ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాంట్రాక్టు ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ సెంటర్ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అధికారులు, నిర్మాణ నిర్వాహకులు సమన్వయం చేసుకుని పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇచ్చిన గడువులోపు పనులు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, పనుల్లో జాప్యం జరగకుండా అనుకున్న మేర పనుల పూర్తి చేయాలన్నారు. ఈ కేంద్రం ద్వారా నగరంలో భద్రత మరింత పెరుగుతుందని, నగరంలో ఏ మూల ఏమి జరిగినా క్షణాల్లో తెలిసే విధంగా సెంటర్ పనిచేస్తుందన్నారు. అలాగే వాహనాల రాకపోకల నియంత్రణ, నగరంలో కాలుష్య నియంత్రణ, యూజర్ చార్జీల వసూళ్ళు, అపరాధ రుసుము విధింపు వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారానే సాగుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి

**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం ఆర్ కే వి బి పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని ఓంకారం శెట్టి మృతి చెందడంతో మృతదేహానికి జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ గారి తమ్ముడు నిధి స్థానిక నాయకులతో కలిసి ఓంకార్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతని మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయనతో పాటు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పొన్న యుగంధర్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## అక్షయ క్షేత్రంలో ఘనంగా యాతిష్ జన్మదిన వేడుకలు



**రేణిగుంట మేజర్ న్యూస్:** మునయ్య ఢిల్లీరాణి కుమారుడు యాతిష్ ఏడవ జన్మదిన వేడుకలను ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రేణిగుంట ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మానసిక వికలాంగులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు.ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ కుమారుడి జన్మదినం సందర్భంగా మునయ్య ఢిల్లీరాణి దంపతులు మానసిక వికలాంగులకు అన్నదానం చేయటం హర్షించదగ విషయమని అన్నారు.ప్రతి ఒక్కరు సేవాగుణాని అవలంబించుకొని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలని కోరారు.మీకు తోచిన విధంగా స్వచ్ఛంద సంస్థల ద్వారా అయినా లేదా నేరుగా అయిన పేదవారికి సహాయం చేయాలని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల పార్టీల కోసం డబ్బులు వృధా చేయకుండా అనాధ పిల్లలకు దివ్యాంగులకు మీకు తోచిన విధంగా మీ తోడ్పాటు అందించాలని తెలుపునిచ్చారు.

## వైద్య ఖర్చులకు 20 వేలు ఆర్థిక సాయం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** రామచంద్రాపురం మండలం కొత్త వేపకుప్పం పంచాయతీ పరిధిలోని పాత వేపకుప్పం గ్రామంకు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు పి.గురవారెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ నగదును ఆయన కుమారుడు శేఖర్ కు మంగళవారం తుమ్మలగుంట నివాస వద్ద అందజేశారు. ఇప్పటికే మెరుగైన వైద్య సేవలు అందించాలని స్విమ్స్ వైద్యులకు సూచించినట్లు తెలిపారు. ఆయన త్వరగా కోలుకుంటారని ధైర్యం చెప్పారు. ఏ అవసరమొచ్చినా తెలియజేయాలని, సర్పంచ్ హిమాల్ రెడ్డి కూడా అందుబాటులో ఉంటారన్నారు.

## యవాడ మహా ధర్నా ను జయప్రదం చేయండి

**- సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా**

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఈ నెల 27,28 వ తేదీలలో కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే మహా ధర్నా ను జయప్రదం చేయాలని సీఐ టియు జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ గుప్తా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని,కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, టైం స్కేల్, డైలీ వేజ్, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్‌లతో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.కనుక కార్మికులు ప్రతి ఒక్కరూ తప్పక హాజరు అయ్యి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## పాకాల లో పులివర్తి నాని జన్మదిన వేడుకలు

**పాకాల మేజర్ న్యూస్**




తిరుపతి జిల్లా పాకాల మండలం పాకాల లో పులివర్తి నాని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు పాకాల బస్టాండ్ లో పూల వర్షంతో పూలమాలవేసి ఘనంగా సత్కరించి టపాకాయలు పేల్చి జన్మదిన శుభాకాంక్షలు నానికి తెలిపారు ఈ వేడుకల్లో పెద్ద మొత్తంలో జనాలు పార్టీ నాయకులు కార్యకర్తలు నానికి శుభాకాంక్షలు తెలిపారు

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : ఆర్డీవో

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:**



ఓటర్ల జాబితా సవరణ -2024 కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈఆర్వో , ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ కోరారు. మంగళవారం చిత్తూరు ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం -2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ, ఏఈఆర్వోలు మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 2, 3వ తేదీల్లో "ప్రత్యేక ఓటరు నమోదు అవగాహన" కార్యక్రమాన్ని పోలింగ్ కేంద్రం స్థాయిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. జనవరి 1, 2024 కు 18 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న వారు ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, జిల్లా సర్వేయర్ రషీద్ భాష, సీఎంఎం గోపి, ఇతర అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పెండింగ్ క్లైయిమ్‌లను వెంటనే పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఓటర్ జాబితాకు సంబంధించిన పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ సన్మోహన్ తెలిపారు. మంగళవారం వెదురు కుప్పం తహసిల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఓటర్ జాబితాకు సంబంధించిన 6,7,8 క్లెయిమ్స్ లను నిర్ణీత గడువు లోపల నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. నవంబరు 23వ తేదీ లోపు పెండింగ్ స్థాయిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఫారం 6,7,8 క్లెయిమ్స్ లను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో బిఎల్వోలు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఉపతహసిల్దార్లు కోమల, జయంత్, గణాంక శాఖ అధికారి, సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధి ప్రణాళికలను సంసిద్ధత చేసుకోండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలంలో ఉన్న పాఠశాలల ఆవాస ప్రాంతము మరియు పాఠశాల అభివృద్ధి ప్రణాళికపై సమావేశాన్ని మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు. విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల కూడా విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని.పాఠశాల ఆవాస ప్రాంతంలో గల 50 నుండి 180 విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి కూడా విద్య నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు మంచి సద్భావన వాతావరణం కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు అనేక అంశాల పట్ల వగాహన కల్పించాలని తెలిపారు.పాఠశాలకు సంబంధించిన ప్రణాళికలను పూర్తి చేయాలని తెలిపారు.ఎఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు సి ఆర్ ఎం టి లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రామచంద్రాపురం మండలంలో ఘనంగా పులివర్తి నాని జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పులివర్తి నాని జన్మదిన వేడుకలు రామచంద్రపురం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పులివర్తి నాని భారి కేకను కట్ చేసి పలువురికి పెంచి పెట్టారు. ఈ సందర్భంగా మండల కోడలి పసుపు మయంగా మారిపోయింది. రామచంద్రపురం కూడిలి నందు మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పులివర్తి నాని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండలానికి వచ్చిన పులివర్తి నానికి మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభా మందిరంలో పులివర్తి నాని అభిమానుల మధ్య భారీ కేకును కట్ చేసి పలువురికి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి నానిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు గజమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నూరేళ్లు పులివర్తి నాని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా అనుపల్లి పంచాయతీలో బొప్పరాజు పల్లి గ్రామంలో పులివర్తి నాని జన్మదిన వేడుకలు జవ్వాది ప్రకాష్ యాదవ్, కొర్లకుంట నరసింహారెడ్డి, కానాల ప్రసాద్ రెడ్డి వారి ఆధ్వర్యంలో బొప్పరాజు పల్లి గ్రామంలో ప్రజల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుజనార్దన్ చౌదరి, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు ఉమాపతి నాయుడు , కూరా హరి ప్రసాద్, జవ్వాది ప్రకాష్, కానాల ప్రసాద్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, బొడ్డు సోము రాయల్, బేగాల పురుషోత్తం రాయల్, బండి విజయ్ కుమార్ రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి,ఢిల్లీ నాథ్ రెడ్డి , సోమశేఖర్ శెట్టి, జేడీ జగన్, పెద్ద ఎత్తున తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



**బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ**

## తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు

**- మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముక లాంటి వారని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నగరంలోని స్థానిక చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో నందు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన బీసీ కులాల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాసులు సభ అధ్యక్షులుగా 1500 మంది తో పెద్ద ఎత్తున సభ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ నుండి మాజీ ఎం పి నిమ్మల కృష్ణప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ పరిశీలకులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు సి ఆర్ రాజన్, పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మొదలయ్య సంఘం కన్వీనర్ త్యాగరాజన్, జనసేన పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆరని కవిత, మాజీ మేయర్ కటారి హేమలత, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఎన్నికల క్షత్రియ అధ్యక్షుడు ముని రాజ, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్, మునిరత్నం రెడ్డి, ధరణి ప్రకాష్, మురళి, వెంకటేష్, రవి యాదవ్, పార్లమెంట్ యాదవ సాధికార కన్వీనర్ శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ వడ్డెర కన్వీనర్ వెంకటేష్, డిప్యూటీ మాజీ మేయర్ సుబ్రి, నగర పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్, పాలయకిరి కన్వీనర్ దేవి, కురవ కన్వీనర్ బతి గౌడ, విశ్వబ్రాహ్మణ కన్వీనర్ రామ్మూర్తి, దాసరి కన్వీనర్ కోలా జయచంద్ర, యాదమరి మండల పార్టీ అధ్యక్షులు మురార్జీ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు జనార్దన్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, గోపాలకృష్ణ, గోపి, బాల, నాగరాజా, నిత్య, వెంకటేశు , మురుగ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 16 17న తిరుపతిలో బాలోత్సవం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**



తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు డిసెంబరు 16 17 తేదీలలో బాలోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి పయ్యావుల గురునాథం తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం బాలోత్సవంకు సంబంధించి బ్రోచర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలోత్సవంలో ప్రధానంగా పిల్లల్లో సామాజిక స్పృహ, దేశభక్తి, సమిష్టి తత్వం, శాస్త్రీయ ఆలోచనలు పెంచడం, మూఢనమ్మకాలకు దూరంగా, ఒత్తిడి చదువుల నుండి బయటపడేలా అటు పిల్లలను తల్లిదండ్రులను అవగాహన కల్పించాలని ఆశయంతో బాలోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రైవేట్ ప్రభుత్వ విద్యార్థులు హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెంకాయల దామోదరం, మల్లారపు నాగార్జున, నారాయణ, రెడ్డప్ప, తహ సున్నీసా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నని సీఎంగా గెలిపించుకుందాం

**పెనుమూరు, మేజర్ న్యూస్:**



రానున్న ఎన్నికలలో మళ్లీ జగనన్నే సీఎంగా గెలిపించుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సి ఆర్ కండ్రిగ గ్రామంలో గ్రామపంచాయతీలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల ముంగటికే ప్రభుత్వ పాలన తీసుకోవాల్సిన ఘనత ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. అనంతరం మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కులమత పార్టీ విభేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను నాయకులు వాలంటీర్లు గృహ సారథులు ప్రతి ఇంటింటికి వెళ్లి తెలియజేశారు. కార్యక్రమంలో వైస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్,వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాము, బీసీ సెల్ అధ్యక్షుడు నీలా పండరినాథ్,నాయకులు కృష్ణారెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు యతీశ్వర్ నాయుడు,మండల సేవాదళ్ అధ్యక్షుడు దూది మునేంద్ర,మండల యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మీనా,సామిరెడ్డిపల్లి ఎంపీటీసీ జమున, ఏఎంసీ డైరెక్టర్ రమేష్, ఆర్యవైశ్య సంగం మండలాధ్యక్షుడు మోహన్ శెట్టి,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దేవళ్ళ మధు, బీసీ సెల్ ప్రధానకార్యదర్శి జయచంద్ర మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగనే ఎందుకు కావాలి

**గుడిపాల, మేజర్ న్యూస్:**



గుడిపాల మండల కేంద్రంలో ఏ ఎల్ పురం సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్‌కి జగన్ మళ్ళీ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని వైసీపీ మండల అధ్యక్షుడు జనార్ధన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మండల ఎంపీపీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ సీఎం ఎందుకు కావాలి అంటే ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలకే కృషి చేస్తున్న ముఖ్య నాయకుడు అందుకే మళ్ళీ జగన్ సీఎం కావాలన్నదే ప్రజల కోరికని ఎమ్మెల్యే తెలిపారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాల అజెండా ద్వారా ప్రజల్లోకి వెళ్లి తమ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులను గుర్తు చేయాలన్నారు. పాదయాత్రలో చెప్పిన ఎన్నికల మేనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలియే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆశయం ద్వారా ప్రతి పేదవాడు ముఖంలో చిరునవ్వుతో మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని ప్రజలు కోరిక అని ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంల ఎమ్మెల్యే శ్రీనివాసులు, మండల ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు జనార్ధన్ ,సర్పంచ్ రజనీకాంత్, సచివాలయాల కన్వీనర్ సాయి, ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, వైసిపి యూత్ ప్రెసిడెంట్ శింబు, మురళి, ఉదయ్. మరియు సచివాలయ సిబ్బంది కన్వీనర్లు ,గృహ సారథులు, వాలంటరీలు గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురవా రెడ్డి వైద్య ఖర్చులకు 20 వేలు ఆర్థిక సాయం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండలం.. కొత్త వేపకుప్పం పంచాయతీ పరిధిలోని పాత వేపకుప్పం గ్రామంకు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు పి. గురవారెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ నగదును ఆయన కుమారుడు శేఖర్‌కు మంగళవారం తుమ్మలగుంట నివాస వద్ద అందజేశారు. ఇప్పటికే మెరుగైన వైద్య సేవలు అందించాలని స్విమ్స్ వైద్యులకు సూచించినట్లు తెలిపారు. ఆయన త్వరగా కోలుకుంటారని ధైర్యం చెప్పారు. ఏ అవసరమొచ్చినా తెలియజేయాలని, సర్పంచ్ హిమాల్ రెడ్డి కూడా అందుబాటులో ఉంటారన్నారు.

## పశువుల వ్యాన్లో తరలించడం దారుణం

### - మాజీ జెడ్పిటిసి రమేష్ రెడ్డి ఆవేదన



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ ముందు కాల్చుకున్న వ్యక్తిని అసహ్యంగా పశువులు తరలించే వ్యాన్లో ఆసుపత్రికి పోలీసులు తరలించడం చాలా బాధాకరమని మాజీ జడ్పిటిసి సభ్యులు రమేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రగిరిలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ విజయవాడకు చెందిన మణికంఠ అనే వ్యక్తి చంద్రగిరి పోలీస్ స్టేషన్లో శరీరంపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని, గాయపడిన మణికంఠను పశువులు తరలించే వ్యాన్లు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించడం దారుణమన్నారు. చంద్రగిరిలో 108 వాహనం ఉన్నప్పటికీ అతని పశువుల వ్యాన్లు ఎందుకు తరలించారు పోలీసులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకేదైనా ప్రైవేట్ వ్యాన్లో తరలించి ఉండవచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. అంటే కాలిన వ్యక్తి పోలీసులకు పశువుగా కనపడ్డారా అని ఆయన సూటిగా పోలీసులను ప్రశ్నించారు. దీనిపై తాను తీవ్ర మనోవేదన చెందినట్లు చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి కాలిన మణికంఠను పశువుల వ్యాన్ లో తరలించిన అధికారులపై చట్టపైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై తాను ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే విజయవాడకు చెందిన మణికంఠను భయపెట్టిన కానిస్టేబుల్ శ్రీనివాసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మా ఏ జెడ్పిటిసి సభ్యులు రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతి రొయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మణికంఠను వైద్యులు మెరుగైన వైద్య సేవల నుంచి బ్రతికించాలని ఆయన ప్రాధేయపడ్డారు.

## జీవితంపై విరక్తితో మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య

**పుంగనూరు, మేజర్న్యూస్:**
చిత్తూరుజిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలంలో దారుణం జరిగింది. సోమలలో తిరుపతి రోడ్డులో గల జగనన్న కాలనీ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని మంగళవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు పరిశీలించగా తొలుత మహిళను పెట్రోల్ పోసి కాల్చి చంపినట్లు గుర్తించారు. సగం శరీరం కాలిపోవడంతో గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహం ఉండడం, సంఘటనా స్థలంలో మద్యం బాటిళ్లను గుర్తించడంతో ఇది హత్య లేదా ఆత్మహత్య అనే కోణంలో సిఐ రాఘవరెడ్డి తనదైన శైలిలో కేసును విచారించారు.మృతదేహం సోమలకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కోటేశ్వరయ్య భార్య విజయలక్ష్మి (45)గా గుర్తించారు. సదరు మహిళ 9 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తమ ప్రాథమిక విచారణలో తేలిందని, పోస్టుమార్టం రిపోర్ట్లో మరిన్ని విషయాలు బయటపడతాయని సీఐ తెలిపారు.



## కుప్పంని భారతదేశ పటంలో కనిపించేలా చేసిన ఘనత చంద్రబాబు

### - గతం గుర్తు చేసుకుందాం..బాబు రుణం తీర్చుకుందాంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గ ప్రజలకు, గ్రామాలకు, పట్టణానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా పనిచేసే దిశగా టిడిపి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్" గతం గుర్తుచేసుకుందాం..బాబు రుణం తీర్చుకుందాం... కార్యక్రమాన్ని 3వరోజు కుప్పంమండలం గుండ్లమడుగు గ్రామంలో ప్రారంభిం చారు. కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ పి.ఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్లు కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం గడచిన నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుండ్లమడుగు గ్రామానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరించారు. గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్కంచర్ల శ్రీకాంత్ను గ్రామీణ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. గుండ్లమడుగు గ్రామంలో ఇంటి ఇంటికీ తిరుగుతూ బాబు ష్యూరిటీ..బావుష్యత్ గ్యారంటీ... వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు ఎన్నడు లేని విధంగా లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి కి ఓటు వేసే అదృష్టం ఒక్క కుప్పం ప్రజలకు మాత్రమే ఉందన్నారు. పనిష్మెంట్ ఏరియాగా ఉన్న కుప్పం ప్రాంతాన్ని భారత దేశ పటంలో కుప్పం కనిపించేలా చేసిన ఘనత చంద్రబాబు అన్నారు.మీతో పాటు పదిమందితో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయించాలని అభ్యర్థించారు. లక్ష ఓట్ల మెజారిటీ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామీణ ప్రాంతంలో ఇంటి తిరుగుతూ అవ్వ, తాతలను ఆప్యాయంగా పలకరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో ఉన్న అనుబంధాలను ఆయనతో తీసుకున్న ఫోటోలను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం లకు చూపుతూ గతాన్ని గ్రామస్తులు గుర్తు చేశారు. చంద్రబాబు చలవతోనే మా గ్రామాలు అభివృద్ధి చెందిందని ఊపిరి ఉన్నంతవరకు చంద్రబాబుకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామని గ్రామస్తులు ఆయనతో చెప్పారు. అనంతరం గ్రామస్తులు ఇచ్చిన తినుబండారాలను తింటూ గ్రామీణ ప్రజలను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కుప్పం టీడీపీ ఇంఛార్జి పి.ఎస్.మునిరత్నం, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, దళిత నాయకులు కన్నన్ యువత జె.కే.సంతోష్, వేడి, మురళీ, ఈశ్వర్, ఐ టీడీపీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి బిడ్డగా ఆదరించండి



**కుప్పం, మేజర్న్యూస్:** 2024 ఎన్నికల్లో కుప్పం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్ ను మీ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపించాలని భరత్ సతీమణి దుర్గ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా కుప్పం మండల పరిధిలోని మోట్లచేను పంచాయతీ పరిధిలోఆమె పర్యటిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు సారే ఇచ్చి భరత్కు అండగా ఉండీ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

### గురవారెడ్డికి మెరుగైన వైద్యసేవలు

## అందించండి : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** గురువారెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వైద్యులను కోరారు. స్విమ్స్లో చికిత్స పొందుతున్న రామచంద్రాపురం మండలం పాత వేపకుప్పం పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకుడు పి.గురవారెడ్డిని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రెండు కిడ్నీలు దెబ్బతినడంతో డయాలసిస్ జరుగుతోందని వైద్యులు తెలిపారు. మాకు అత్యంత ఆప్తుడని, ఆయనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు. గురవారెడ్డి కుమారుడు శేఖర్, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట పాత వేపకుప్పం సర్పంచ్ హిమాల్ రెడ్డి ఉన్నారు.

### ఓటర్ల జాబితాలో

## అభ్యంతరాలు తెలపండి



వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న నగర పాలక సంస్థ కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** నియోజకవర్గం ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే త్వరగా తెలపాలని ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత రాజకీయ పార్టీల నాయకులకు చెప్పారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు నుండి ఈ మేరకు దరఖాస్తులు వచ్చాయి, ఎంత వరకు వాటిని పరిష్కరించారో అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ నెల క్రితమే ఓటర్ల జాబితా ముసాయిదా విడుదల చేశామని, జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి దరఖాస్తులు ఉంటే ఇవ్వాలన్నారు. అభ్యంతరాల దరఖాస్తులు బి.ఎల్. ఓ లకు త్వరగా అందివ్వాలని, వారు వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు బి.ఎల్. ఓ. లకు, ఎన్నికల అధికారులకు సహకరిస్తే అందరూ కలసి పారదర్శకమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయవచ్చునన్నారు. అనంతరం బి.ఎల్. ఓ.లు, సూపర్ వైజర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడి మీకు అందిన అభ్యంతరాల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అందరూ స్వయంగా వెళ్ళి పరిశీలించాలని, తొలగించాల్సి వస్తే ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రం ఉంటేనే చేయాలన్నారు. ఎన్నికల విధులు చాలా జాగ్రత్తగా నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఈ.డి.టి. జీవన్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## వివాహిత అనుమానస్పద మృతి



**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎస్ గొల్లపల్లి వద్ద ఉన్న జోగిండ్లు గ్రామంలో అనుమానాస్పద రీతిలో వివాహిత (19) మృతి చెందినట్లు రాళ్లబూదుగూరు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కుప్పం మండలం జరుగు పంచాయతీలోని చిన్నచల్లార్లపల్లి గ్రామానికి చెందిన శంకరప్ప కుమార్తె శోభ(19)ను శాంతిపురం మండలం ఎస్ గొల్లపల్లి గ్రామంలోని జోగిండ్లు గ్రామనివాసి బాలాజీతో ఏడాది జూన్ 10న వివాహమైంది. కాగా సోమవారం రాత్రి శోభ అనుమానాస్పద రీతిలో మృతి చెందడంతో శోభ కుటుంబ సభ్యులు రాళ్ళబూదుగూరు పోలీసులకు చేశారు. దీంతో కుప్పం రూరల్ సిఐ ఈశ్వర్ రెడ్డి శాంతిపురం మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వి.సుమన్‌లు ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.

## పులివర్తి నానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పులిగోరు



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు పులివర్తి నానిని మంగళవారం ఆయన ఇంటి వద్ద తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, మాజీ డైరెక్టర్లు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పులివర్తి నాని రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు మురళీకృష్ణ రెడ్డి తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ మునిరామయ్యల్లలు ఉన్నారు.

## డబల్ ఎంట్రీ ఓట్లను తొలగించాలి

**- వినతి పత్రం సమర్పించిన కంకణాల రజనీకాంత్ నాయుడు**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తి ం ् ు ప ् తి నియోజకవర్గంలో డబుల్ ఎంట్రీ ఓట్లను, మృతి చెందిన వారి ఓట్లను, షిఫ్టింగ్, దొంగ ఓటర్లను వెంటనే తొలగించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు కోరారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ హరితను కలసి తిరుపతిలో ఉన్న దొంగ ఓటర్ల వివరాలను ఆధారాలతో పాటు కంకణాల రజనీకాంత్ నాయుడు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో పోలింగ్ బూత్లలో బిఎల్వోలు ఒక నెల రోజులపాటు ఇంటింటికి క్షుణ్ణంగా తిరిగి గుర్తించినటువంటి డెత్ ఓటర్లు డబుల్ ఎంట్రీ ఓటర్లు ఆబ్సెంటి ఓటర్లు షిఫ్టింగ్ ఓటర్లు అడ్రస్ లేని ఓటర్లను తొలగించలేదని చెప్పారు. ఓటర్లు జాబితాలో ఉన్న ఓటర్ల జంబ్లింగ్ సీరియల్ నెంబర్లతో డోర్ నెంబర్ లపై తెలిపినటువంటి ఓట్లను తొలగించకుండా డ్రాఫ్ట్‌లో గుర్తించలేని విధంగా గందరగోళం లోనికి నెట్టారని ఆరోపించారు. తిరుపతి నియోజకవర్గంలోని 11వ డివిజన్ 26వ డివిజన్ 46 డివిజన్లలో ని పోలింగ్ బూతులలో ఓటర్ల వివరాలతో పాటు ఎపిక్ నెంబర్లను కమీషనర్ కు అందజేసినట్లు చెప్పారు. జనవరిలో రాబోయే 2024జనవరిలో రాబోయే కొత్త ఓటర్ల జాబితాలో తాము గుర్తించిన మృతి చెందిన డబ్బులు ఎంట్రీ షిఫ్టింగ్ దొంగ ఓట్లను తొలగించి ముద్రించాలని కోరారు. లేనిపక్షంలో తగిన ఆధారాలతో హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. కావున ప్రజాస్వామ్యంలో ఎన్నికల అధికారులు ప్రజలకు ఓటు వేయడానికి స్వాతంత్రం కల్పించిన బాధ్యత హక్కు మీకు ఉన్నదని తెలిపారు. అధికార పార్టీ నాయకుల వక్రీలకు ఓటర్ల జాబితాను ముద్రించాలని ప్రతి ఒక్క ఓటరుకు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రజినీకాంత్ నాయుడు తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, 26,27, 46 డివిజన్ల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, నాగప్రతాప్, రామచంద్రారెడ్డిలు ఉన్నారు.

# డాక్టర్‌ని గౌరవిచ్చినట్టే డ్రైవర్‌ని గౌరవించాలి

**-అధికారంలోకి వచ్చాక డ్రైవర్లకు ఆదాయ, అరోగ్య భరోసా కల్పిస్తాం - మోటర్ కార్మికులతో జనసేన ఆత్మీయ సమావేశంలో ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** సమాజంలో ప్రతి వృత్తి నిపుణుడినీ గౌరవించినట్టే డ్రైవర్లనూ గౌరవించాలన్నారు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. మంగళవారం మోటార్ కార్మిక సోదరులతో జనసేన ఆత్మీయ సమావేశం తిరుపతిలోని ఓ ప్రైవేటు హోటల్‌లో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సమస్యపై ప్రశ్నించడం తమ నాయకుడు పవన్ కళ్యాణ్ నేర్పించారన్నారు. కారు అనేది ఒకప్పుడు కారు స్టేటస్ సింబల్ గా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు సమాజానికి డాక్టర్ ఎంత అవసరమో డ్రైవర్ కూడా అంతే అవసరంగా మారారన్నారు. డాక్టర్ కి, ఇంజనీర్‌కి గౌరవం ఉంటుందని, డ్రైవర్ కి ఎందుకు గౌరవం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. డాక్టర్‌కి తెల్ల కోటు, లాయర్ కి నల్లకోటు ఉన్నట్టే డ్రైవర్ కి కూడా ఏదో ఒక రంగు కోటు కేటాయించాలన్నారు. ఒక డ్రైవర్ అంటే చిన్న చూపు ఉందని, వారికి ఉన్నతమైన స్థానం ఉండాలని పవన్ కళ్యాణ్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ పెంచారన్నారు. డ్రైవర్ల సమస్యలను తమ నాయకుడికి కచ్చితంగా వివరిస్తామన్నారు. అందరికీ భరోసాలున్నాయని, డ్రైవర్ కి ఏ భరోసా లేదన్నారు. భరోసా కావాలంటే అందరూ ఒకే మాటపై ఉండాలన్నారు. డిమాండ్‌కి కమాండ్‌కి అలా తేడా ఉందన్నారు. అందరూ ఒకమాట మీద ఉంటే కమాండ్ చేయవచ్చని, కొందరు మాత్రమే మాటమీద ఉంటే డిమాండ్ అవుతుందన్నారు. పవన్ కళ్యాణ్ కు సమాజంకి ఏమి ఇవ్వాలో తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అసెంబ్లీ ఇంచార్జి కిరణ్ రాయల్, తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, చిత్తూర్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధు బాబు,ఆకుల వన, జిల్లా కార్యదర్శి ఆనంద్, సీనియర్ నాయకులు కృష్ణయ్య, తదితర జనసేన నాయకులు, జనసైనికులు, తిరుమల తిరుపతి టాక్సీ డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ లీడర్స్, సభ్యులు రాజేష్ యాదవ్, హరి నాయక్, ఆంజనేయులు, గుణ శేఖర్, కిరణ్ కుమార్, రాజేష్ నాయక్, ఎస్ వీ ఎస్ రమణ, దేవేంద్ర, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ప్రభుత్వం చేపట్టిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో సూచించిన నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని చిత్తూరు జిల్లా వైద్య శాఖ గణాంక అధికారి జార్జ్ అన్నారు మంగళవారం ఆయన శాంతిపురం మండల సచివాలయ కేంద్రంలో కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది అన్ని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు కృషి చేయాలని, సీజనల్ వ్యాధులు వాటి లక్షణాలు పై వైద్యారోగ్య సంగతి తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కుటుంబ వైద్యుల కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా విద్యాధికారి గుణశేఖర్, శాంతిపురం, రాళ్లబూదుగూరు, వీర్నమల, రామకుప్పం, విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు, ఎంఎల్ హెచ్ పిలు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- వైద్య ఉద్యోగుల జాయింట్ సమావేశంలో డాక్టర్ రఘునందన్**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వైద్య విద్య అడిషనల్ డైరెక్టర్, డాక్టర్ రఘునందన్, డెప్యూటీ డైరెక్టర్ కర్రి అప్పారావు స్పష్టం చేశారు. ఈ మేరకు విజయవాడలో మంగళవారం ఏపీ మెడికల్ ఉద్యోగులు వైద్య అధికారులను కలిశారు. ఈ మేరకు బుధవారం విజయవాడ వైద్య విద్య సంచాలకులు కార్యాలయంలో వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నాయకులు, వైద్య విద్య అడిషనల్ డైరెక్టర్, డాక్టర్ రఘునందన్, డెప్యూటీ డైరెక్టర్ కర్రి అప్పారావు (అడ్మిన్)తో జాయింట్ సమావేశం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి బాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలోయూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ వైద్య విద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జాయింట్ సమావేశం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైద్య ఉద్యోగుల సమస్యలను వైద్య అధికారులకు యూనియన్ నాయకులు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వైద్య అధికారులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు అన్ని కేటగిరీలో 565,154, జీఓల ప్రకారం అర్హులు అయిన లాబ్ టెక్నీషియన్, ఓ.టి అసిస్టెంట్ పదోన్నతులు అర్హులు ఆధారంగా పదోన్నతులు కల్పిస్తామని, నాన్ మెడికల్ అసిస్టెంట్ గెజిటెడ్, బయో కెమిస్ట్రీ (గెజిటెడ్) కు నోటిఫికేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. లైబ్రేరియన్ డైటీసియన్ పదోన్నతులు పరిశీలిస్తామని తెలియచేశారు. ఫార్మసీ లోని ఆరోగ్యశ్రీ స్టాఫ్ ఇన్సెంటివ్స్ చెల్లించేందుకు అమెండ్మెంట్ కావాలని, అదనపు ఫార్మసిస్ట్ గ్రేడ్ -1 ఫార్మసీ సూపర్వైజర్, లాబ్ టెక్నీషియన్ గ్రేడ్-1, ల్యాబ్ సూపర్వైజర్, చీఫ్ రేడియో గ్రాఫర్ పోస్టులను మంజూరు చేయాలని యూనియన్ నాయకులు త్వరగా ఈ అంశాలపై చర్చించి త్వరలోనే ఆదేశాలు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బి.స్వామి బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బాలరాజు నాయుడు, ఉపాధ్యక్షుడు లక్ష్మణమూర్తి, ఎస్ వి వైద్య కళాశాల బ్రాంచ్ అధ్యక్షులు వీర కిరణ్ పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి

**సత్యవేడు,మేజర్ న్యూస్:** సత్యవేడు దేవాంగ సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో మన్నె శివయ్య సంఘం మాజీ అధ్యక్షులు దేవాంగ సంఘం )కుటుంబీకులు వారి స్వగృహం నందు 2023 సం.లో 10 వ తరగతి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతి అందించారు.కొనంకి పోషిక,ఇంటర్మీడియట్లలో టాపర్ గోదారి మాధవ్,దేవాంగ కుల టాపర్ లకు తలా 5000/-,చొప్పున మొత్తం 10000/-నగదు పారితోషికం విద్యార్థుల తల్లితండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా దాత శివయ్య మాట్లాడుతూ ఈ పారితోషికం ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు.సంఘం అధ్యక్షులు పాండురంగయ్య మాట్లాడుతూ సంఘం తరుపున ధన్యవాదములు తెలియచేస్తూ,విద్యకు ఇలాంటి ప్రోత్సహాలు అవసరమని తెలిపారు.దేవాంగ సంక్షేమ ప్రధాన కార్యదర్శి యారాశి మురళీకృష్ణ,ఉపాధ్యక్షులు బండారు మోహన్ బాబు, యం.గణపతి, కోశాధికారి రవి బాబు,ఆర్గనైజయింగ్ సెక్రటరి మన్నె ఉదయకుమార్,సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే కావాలి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు బియ్యపు మధుసూధన రెడ్డి ఆదేశాలు మేరకు ఏర్పేడు మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహన ప్రియ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఏర్పేడు మండలం వైసిపి ఇంఛార్జి గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి తిరుమలయ్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి యండి పుత్తూరు గ్రామంలో 19 కోట్ల రూపాయలు మేరకు లబ్ది జరిగినట్లు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యంపిపి గీత వైస్ యంపిపి జమళ్ల శ్రీనివాసులు జనార్ధనరెడ్డి యంపిటిసి పద్మమ్మ మండల అధ్యక్షులు కూనాటి రమణ యాదవ్ కో ఆప్షన్ సభ్యులు బత్తిశెట్టి సర్పంచులు యంపిటిసిలు మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారంటీ...జనసేన విజయ యాత్ర



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ - టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ఉమ్మడి మినీ మానిఫెస్టోను శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి మండలం, నారాయణపురం పంచాయతీ, విశాలాక్షి కాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను వివరించడం జరిగింది, ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని కోరడం జరిగింది. గ్రామంలో స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ కాలువలు, సి. సి. రోడ్లు సరిగా లేవని ప్రజలు వినుత గారికి తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని సమస్యలు త్వరిత గతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు పేట చిరంజీవి, శారద, కవిత, బత్తెమ్మ పుష్ప, రాజేష్, సురేష్, గురవయ్య, హేమంత్ , దినేష్, జనసైనికులు తులసీ రామ్, దివాకర్, కొండ మిట్ట గోపి తదితరులు పాల్గొన్నారు, ఫోటో రైట్ అప్ జనసేన పార్టీ ప్రచారంలో జనసేన పార్టీ నాయకులు